# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 19-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:99 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి..

ఉపాధి కోసం సుదూర దేశం వెళ్లిన తెలంగాణ వాసి... ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అకాల మరణం చెందాడు. జగిత్యాల జిల్లాకు చెందిన రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్ వెళ్లాడు.

## చంద్రబాబు మాటల మనిషి

మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కేవలం మాటల మనిషి మాత్రమేనని, ఆయన హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అవినీతి వంటి పలు అంశాలపై ఆయన ఘాటుగా స్పందించారు.

## అమిత్ షాతో మంత్రి
# నారా లోకేశ్ భేటీ



- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ
- సాయంత్రం మరికొందరు కేంద్ర మంత్రులతో లోకేశ్ భేటీ అయ్యే అవకాశం
- ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోనూ సమావేశమైన మంత్రి

## బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు
# బాంబు బెదిరింపు

- గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఈమెయిల్ ద్వారా హెచ్చరిక
- బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు
- ఎలాంటి బాంబు లేదని నిర్ధారించిన అధికారులు
- ఎవరో ఆకతాయి కావాలనే ఈ బెదిరింపు ఈమెయిల్



హైదరాబాద్ నగరంలోని బేగంపేట విమానాశ్రయంలో బుధవారం ఉదయం కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈమెయిల్ ద్వారా వచ్చిన సందేశం కలకలం రేపింది

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్
# చేయించారు

- తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల
- ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య
- ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడతారా అని ప్రశ్న



## పాకిస్థాన్‌లో రైలు ట్రాక్‌పై
# బాంబు పేలుడు..

- పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరు బోగీలు
- సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఘటన
- రైలు మార్గంలో ఐఈడీ బాంబు అమర్చినట్లు అనుమానం
- పేలుడు ధాటికి ట్రాక్‌పై మూడు అడుగుల గొయ్యి





## నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ
# ఏర్పాటు చేశాం

### గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి
- హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా 'వాళ్లే' పోటీ
- ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోంది
- డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్18,(నిజం చెపుతాం) హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు.బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏఐ రూపొందించిన కంటెంట్‌కు
# వాటర్‌మార్క్ ఉండాలి

- ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన
- పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి
- భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిజ్ఞానం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, ముఖ్యంగా డీప్‌ఫేక్‌ల వ్యాప్తిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆల్‌బెర్టాలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ ద్వారా రూపొందించే కంటెంట్‌కు తప్పనిసరిగా వాటర్‌మార్కింగ్ ఉండాలని లేదా అది ఏఐ సృష్టించినదనే స్పష్టమైన ప్రకటన ఉండాలని అభిప్రాయపడ్డారు.సమాజంపై ఏఐ చూపిస్తున్న ప్రభావం గురించి ప్రస్తావిస్తూ, ఈ సాంకేతికతకు సంబంధించిన సమస్యలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా సమగ్రమైన పాలనా వ్యవస్థ అవసరమని ప్రధాని మోదీ సూచించారు. ప్రస్తుత యుగం ఏఐదే అయినప్పటికీ, సాంకేతికతతో కూడిన వ్యవస్థలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన నొక్కిచెప్పారు. డీప్‌ఫేక్ కంటెంట్ వల్ల తలెత్తే ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలకు అందుబాటు ధరల్లో, నమ్మకమైన, స్థిరమైన సాంకేతిక వ్యవస్థలను అందించడమే భారత్ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు ప్రయోజనం చేకూర్చినప్పుడే దానికి నిజమైన విలువ ఉంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు.

## పదవుల మీద ఉన్న ధ్యాస..
# తెలంగాణ ప్రజలపై లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ విమర్శలు
- ఎనకటికి ఎవడో ఏదీ అడగకుంటే.. సచ్చిందాకా సాకుతా అన్నాడట
- పదవుల మీద ఉన్న ధ్యాస.. తెలంగాణ ప్రజలపై లేదంటూ ధ్వజం
- ఎన్నికల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్న మాజీ మంత్రి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,జూన్18,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదవుల మీద ఉన్న ధ్యాస.. తెలంగాణ ప్రజలపై లేదంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. ఎనకటికి ఎవడో ఏదీ అడగకుంటే.. సచ్చిందాక సాకుతా అన్నాడట.. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు ఉందని కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా విమర్శించారు."ఏస్తున్న రైతుభరోసా సరే. మరి ఎగ్గొట్టిన రైతుభరోసా సంగతి ఏంది..? ఎగ్గొట్టిన వడ్ల బోనస్ సంగతి ఏంది..? ఎగ్గొట్టిన తులం బంగారం, కళ్యాణలక్ష్మి పరిస్థితి ఏంటి..?



## ఏపీ హైకోర్టులో 'కన్నప్ప'కు
# ఊరట

- కన్నప్ప మూవీపై ఏపీ హైకోర్టులో విచారణ
- మోహన్ బాబు, విష్ణు, సీబీఎఫ్‌సీలకు నోటీసులు
- మూవీ విడుదలయ్యాక అభ్యంతరకర విషయాలు ఉంటే తొలగింపుకు ఆదేశాలు ఇస్తామన్న హైకోర్టు
- తదుపరి విచారణ ఆగస్టు 1కి వాయిదా

## బనకచర్ల అన్యాయంపై ఉత్తమ్ వద్ద
# సమాధానం లేదు

- బనకచర్ల వల్ల తెలంగాణకు జరిగే నష్టంపై మంత్రి మౌనంగా ఉన్నారన్న ఎంపీ అర్వింద్
- పవర్‌పాయింట్ ప్రజంటేషన్ అంతా డైవర్షన్ రాజకీయమేనని విమర్శ
- దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని ఆరోపణ
- కేసీఆర్ ఆదేశాలతోనే ఉత్తమ్ సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారని ఫైర్
- సిట్ నుంచి తనకు ఎలాంటి పిలుపు రాలేదని స్పష్టం చేసిన అర్వింద్
- మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాప్ చేశారో చెప్పాలంటూ ప్రశ్న



హైదరాబాద్,జూన్18,(నిజం చెపుతాం) బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో చెప్పమంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వద్ద సమాధానం లేదని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారని అర్వింద్ ఆరోపించారు.

# ఏపీ హైకోర్టులో 'కన్నప్ప'కు ఊరట

మంచు మోహన్ బాబు, విష్ణు నిర్మించి, నటించిన కన్నప్ప చిత్రంలోని సన్నివేశాలు, పాత్రల పేర్లు బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నిన్న ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నెల 27న చిత్రం విడుదల కానున్నందున ఆ ప్రక్రియను నిలువరించాలని కోరారు. ఇందుకు అంగీకరించని హైకోర్టు.. ప్రతివాదులైన కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీబీఎఫ్ సీ, సీఈవో, సీబీఎఫ్ సీ ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు, కన్నెగంటి బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరిలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది.సినిమా విడుదల అయ్యాక అభ్యంతరకర విషయాలు ఉంటే తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో కన్నప్ప చిత్రం విడుదలకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టయింది.

# పదవుల మీద ఉన్న ధ్యాస.. తెలంగాణ ప్రజలపై లేదంటూ ధ్వజం

"ఏస్తున్న రైతుభరోసా సరే. మరి ఎగ్గొట్టిన రైతుభరోసా సంగతి ఏంది..? ఎగ్గొట్టిన వడ్ల బోనస్ సంగతి ఏంది..? ఎగ్గొట్టిన తులం బంగారం, కళ్యాణలక్ష్మి పరిస్థితి ఏంటి..? ఎగ్గొట్టిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పరిస్థితి ఏంటి..? ఎగ్గొట్టిన రూ.2500 మహాలక్ష్మి పథకం పరిస్థితి ఏంటి..? ఆడబిడ్డలకు ఎలక్ట్రిక్ స్కూటీల పరిస్థితి ఏంటి..? ఆగిపోయిన రైతుబీమా పరిస్థితి ఏంటి..? ఆగిపోయిన రుణమాఫీ పరిస్థితి ఏంటి..?" అని కేటీఆర్ నిలదీశారు.శాసనసభ ఎన్నికల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, లోక్‌సభ ఎన్నికల కోసం దేవుళ్ల మీద ఒట్లేసి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతుభరోసా పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు కుటిల యత్నాలను తెలంగాణ గమనిస్తుంది. మీ పదవుల గ్యారంటీ కోసం ఉన్న శ్రద్ధ.. తెలంగాణ ప్రజలకు మీరిచ్చిన గ్యారంటీ కార్డు అమలుపై లేకపాయే అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు

బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన విమానాశ్రయానికి చేరుకున్నాయి. ఎయిర్‌పోర్ట్ ప్రాంగణమంతా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి మూలను గాలించినప్పటికీ ఎటువంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభ్యం కాలేదుగంటల తరబడి విస్తృతంగా సోదాలు చేసిన అనంతరం విమానాశ్రయంలో ఎలాంటి బాంబు లేదని అధికారులు నిర్ధారించారు. దీంతో అటు పోలీసులు, ఇటు విమానాశ్రయ సిబ్బందితో పాటు ప్రయాణికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఎవరో ఆకతాయి కావాలనే ఈ బెదిరింపు ఈమెయిల్ పంపి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఘటనతో విమానాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని సమాచారం.

# చంద్రబాబు మాటల మనిషి, అమరావతిపై 20 జిల్లాల్లో వ్యతిరేకత: చింతా మోహన్

మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కేవలం మాటల మనిషి మాత్రమేనని, ఆయన హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అవినీతి వంటి పలు అంశాలపై ఆయన ఘాటుగా స్పందించారు.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని చింతా మోహన్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి విషయంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన తెలిపారు. "మూడడుగుల గొయ్యి తీస్తేనే నీళ్లు వచ్చే ప్రాంతంలో 50 అంతస్తుల సచివాలయం కడతారా?" అని ఆయన ప్రశ్నించారు. అమరావతి దేవతల రాజధాని అనడం కూడా సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.సొంత నియోజకవర్గమైన కుప్పంలోనే పేదరికాన్ని, మహిళలపై అత్యాచారాలను, దాడులను అరికట్టలేని చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని చింతా మోహన్ నిలదీశారు. కుప్పంలో ప్రజలు తినడానికి తిండిలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "జీరో కరప్షన్ అంటున్న చంద్రబాబు పాలనలో ప్రతి ఎమ్మార్వో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో డబ్బులు వసూలు చేస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.రాష్ట్రంలో గిరిజనులు, దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని చింతా మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. అరకు ప్రాంతంలో మహిళల ముందే గిరిజన పురుషుల మర్మాంగాలను కోస్తున్నారని, కుప్పంలో ఓ నిరుపేద ఓబీసీ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారని ఆయన ఉదహరించారు. ఇలాంటి దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. చంద్రబాబుకు బంధుప్రీతి ఎక్కువ" అని ఆయన వ్యాఖ్యానించారు.వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంటే భయంతోనే ప్రజలు చంద్రబాబు నాయుడును గెలిపించారని, అంతేకానీ వికసిత ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు నిర్మించలేరని చింతా మోహన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబే అడ్డంకిగా మారారని ఆయన దుయ్యబట్టారు. ఏపీ ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, పది రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చుకునే దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు.

# బనకచర్ల అన్యాయంపై ఉత్తమ్ వద్ద సమాధానం లేదు: ఎంపీ అర్వింద్

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో చెప్పమంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వద్ద సమాధానం లేదని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారని అర్వింద్ ఆరోపించారు.బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "బీజేపీ భరోసా కార్యక్రమం ద్వారా ఎన్నో వినతిపత్రాలు స్వీకరించాం. ముఖ్యంగా చాలా మంది దివ్యాంగులు వచ్చి వారి సమస్యలను మాతో పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికిచ్చిన హామీలను కూడా నెరవేర్చడంలో విఫలమైంది. దీనివల్ల ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట దెబ్బతింది" అని అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహార శైలిపై అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డి సగం కాంగ్రెస్, సగం బీఆర్ఎస్ వ్యక్తిలా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి దర్శకత్వంలోనే తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదంతా కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆడుతున్న నాటకం" అని అర్వింద్ ఆరోపించారు. బీజేపీ మీద బురద చల్లేందుకే ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైనా అర్వింద్ స్పందించారు. "నన్ను సిట్ విచారణకు పిలిచినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదు. నాకు ఎలాంటి నోటీసులు అందలేదు. అసలు మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్‌ను ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదు" అని అర్వింద్ వ్యాఖ్యానించారు. బనకచర్ల విషయంలో వాస్తవాలు మాట్లాడకుండా, పవర్ పాయింట్ ప్రజంటేషన్లతో కాలయాపన చేయడం ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించాలని అర్వింద్ హితవు పలికారు.

# పాకిస్థాన్‌లో రైలు ట్రాక్‌పై బాంబు పేలుడు.. పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్

పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రైలు మార్గాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై శక్తివంతమైన బాంబు పేలింది. ఈ ఘటనలో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ విషయాన్ని స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. క్వెట్టా నుంచి పెషావర్‌కు ప్రయాణిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు జకోబాబాద్ వద్దకు చేరుకున్న సమయంలో ఈ పేలుడు సంభవించింది. దుండగులు రైలు మార్గంలో ఐఈడీని అమర్చడం వల్లే ఈ పేలుడు జరిగిందని ప్రాథమిక సమాచారం. పేలుడు తీవ్రతకు రైలు పట్టాలపై సుమారు మూడు అడుగుల లోతైన గొయ్యి ఏర్పడిందని అధికారులు తెలిపారు.ఈ ఘటనలో ఆరు బోగీలు పట్టాలు తప్పడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేదా గాయపడిన వారి వివరాలకు సంబంధించి పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.కాగా, జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు గతంలోనూ దాడులకు గురైంది. ఈ ఏడాది మార్చి నెలలో పాకిస్థాన్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఇదే రైలును హైజాక్ చేసి, వందలాది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. వారిని రక్షించేందుకు వెళ్లిన పాక్ భద్రతా సిబ్బందిని కూడా మిలిటెంట్లు హతమార్చారు. అనంతరం పాక్ భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి బందీలను విడిపించాయి. ఇప్పుడు మళ్లీ అదే రైలు లక్ష్యంగా దాడి జరగడం కలకలం రేపుతోంది.

# కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు... రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు.తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు.బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు.హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు."గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీ, మా ప్రభుత్వం కూడా ఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారుతోందని, అందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని వివరించారు.రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.'తెలంగాణ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. "ఇక్కడి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు. ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు, వినూత్న విధానాలు తీసుకొస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

# అమిత్ షాతో మంత్రి నారా లోకేశ్ భేటీ

ఏపీ మంత్రి నారా లోకేశ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీ దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. రాష్ట్రానికి సంబంధించిన అనేక కీలకమైన అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేశ్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేశ్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారుఈ సమావేశం అనంతరం లోకేశ్ మరికొందరు కేంద్ర మంత్రులను కూడా కలవనున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్‌ను ఆయన కలవనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా లోకేశ్ ఈరోజు ఉదయం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో కూడా మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## గురుకుల బాయ్స్ పాఠశాలలో యోగ శిక్షణ కార్యక్రమం



హుజూర్ నగర్ జూన్ 18 నిజం చెపుతాం న్యూస్ 11 వ అంతర్జాతీయ జూన్ 21 యోగ డే సందర్బంగా హుజుర్నగర్ బాయ్స్ గురుకుల స్టూడెంట్స్ కి శిక్షణ హుజుర్నగర్ బాయ్స్ గురుకులాల్లో 11 వ అంతర్జాతీయ యోగ డే జూన్ 21 ప్రేపరషన్ కోసం ప్రభుత్వం ఆయుష్ ఆఫీసర్ నుంచి డాక్టర్ సతీష్ రెడ్డి ,ఆయుష్ డిపార్ట్మెంట్ నుంచి యోగ ట్రైనర్ బి రామాంజనేయ రెడ్డి గారు, ఆయుష్ ఫార్మసిస్ట్ శంకర్ స్కూల్ లో విద్యార్థులతో యోగ హాసనాలు, ధ్యానము,యోగ ప్రణామాలు నేర్పిచ్చినారు ఈ కార్యక్రమం లో హుజుర్నగర్ బాయ్స్ గురుకుల ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగ వల్ల విద్యార్థులలో మానసిక, శరీరకాగా ఎంతో ఉపయోగం అన్ని అన్నారు ఈ కార్యక్రమం లో టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో లక్ష దాటిన కొత్త అడ్మిషన్లు...

**- తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందస్తు నిర్ణయం.. బడిబాటతో.. సత్ఫలితాలు**
**- ఫస్ట్ క్లాసులో 55 వేలకు పైగా ... నూతన ప్రవేశాలు**

తుంగతుర్తి జూన్ 18 నిజం చెపుతాంరాష్ట్రంలోని సర్కారు బడుల్లో అడ్మిషన్లు జోరందు కున్నాయి. ఇటీవల ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కారు తీసుకున్న చర్యలు, బడిబాట కార్యక్ర మం సత్ఫలితాలిస్తోంది. స్కూళ్ల ప్రారంభమైన వారం రోజుల్లోనే లక్షకు పైగా కొత్త అడ్మిషన్లు వచ్చాయి. కొత్త అడ్మిషన్లలో సగానికి పైగా ఒకటో తరగతిలోనే ఉన్నాయి. అయితే, ప్రైవేటు బడుల నుంచి సర్కారు స్కూళ్లకు వస్తున్న విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ నెల 12 నుంచి 2025-26 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైంది. సర్కారు బడుల్లో అడ్మిషన్ల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఈ నెల 6 నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం మొదలు పెట్టింది. మం గళవారం నాటికి కొత్తగా 1.17 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో చేరినట్లు సమాచారం. దీంట్లో ఒకటో తరగతిలోనే 55 వేలకు పైగా స్టూడెంట్లు న్నారు. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు మరో 61 వేలమంది ప్రవేశం పొందారు. గతేడాది ఒకటో తరగతిలో 1.74 లక్షల మంది చేరారు. ఈ సారి రెండు లక్షలకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేయడం శుభ పరిమాణం అని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.



### ప్రైవేటు నుంచి సర్కారులోకి..

ప్రైవేటు బడుల నుంచి సర్కారు స్కూళ్లలోకి వలసలు మొదలయ్యాయి. స్కూళ్లు తెరిచిన ఐదు రోజుల్లోనే ఏకంగా 18 వేల మంది ప్రైవేటు నుంచి సర్కారు బడుల్లోకి రావడం గమనార్హం. వీళ్లంతా కూడా రెండో తరగతి నుంచి టెన్త్ వరకు ఉన్న స్టూడెంట్లే. ఇది సర్కారు బడులపై పేరెంట్స్ లో విశ్వాసం పెరుగుతున్నట్టు తెలుపుతోందని వి ద్యావేత్తలు చెప్తున్నారు. దీనికి ప్రభుత్వం నిర్వహి స్తున్న బడిబాట కార్యక్రమం వేదికగా మారింది. మరోపక్క టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ లాంటి సంఘాలు ప్రత్యేకంగా జాతాలు పెట్టి. గ్రామాల్లో కళారూపాలతో పేరెంట్స్ ను చైతన్యవంతం చేయడంలో కీలక భూమిక పోషించాయి.

### ఉపాధ్యాయుల సమిష్టి కృషి, ఉత్తమ బోధనతో.. సత్ఫలితాలు

ఇటీవల బడుల బలోపేతానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. కొత్తగా పదివేల కు పైగా టీచర్లను నియమించగా, ఖాళీగా ఉ న్న చోట్ల బదిలీలు నిర్వహించి సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చింది. దీనికితోడు 1.10 లక్షల మంది టీచర్లకు ఐదురోజుల పాటు ట్రైనింగ్ ఇచ్చింది. దీనికితోడు బడుల్లో అమ్మ, ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వ ర్యంలో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ తరగతులు, చదువులో వెనుకబడిన స్టూడెంట్ల కోసం పలు బడుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో పాఠాలు బోధించడం లాంటివి ఉప యోగపడుతున్నాయి. మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ఉ పాధ్యాయుల ఐకమత్యంతో విద్యార్థులకు ఉత్తమ బోధన కల్పించడం గమనార్హం. మరోపక్క బడులు ప్రారంభించిన రోజే ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల కృషితో ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు యూని ఫామ్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేస్తూ, రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాల ,కళాశాల అధిక ఫీజుల వసూళ్లపై, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ వైస్ చైర్మన్ డిమాండ్ చేశారు.

## మున్సిపాలిటీ లో వందరోజుల ప్రణాళిక సదస్సు

**- తడి చెత్తం పొడి చెత్త వేరు చేసే విధాన**
**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.**



నేరేడుచర్ల జూన్, 18(నిజం చెపుతాం న్యూస్):100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 17వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 18.06.2025 బుధవారం నాడు 01వ వార్డు పాత నేరేడుచర్లలలో తడి చెత్త - పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానంపహొరిగ్యా %ు% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రెయింగ్ చేయించటం జరిగినది. 01వ వార్డు పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించిపహొంఘాలు ఏర్పాటు చేయుటకు స్ట్రీట్ వెండార్స్ లకు సి. ఐ.జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలోహొహొ, మున్సిపల్ కార్యాలయం అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది,, ప్రజా ప్రతినిధులు,పహొకటో వార్డ్ కాలనీ వాసులు మహిళలు గ్రామ పెద్దలుపాల్గొన్నారు .

## దిర్శించర్ల మేజర్ రెవెన్యూ గ్రామంలో భూ -భారతి రెవెన్యూ సదస్సు

**- భూమి సమస్యలు ఉన్న రైతుల దరఖాస్తు చేసుకోవాలి .**
**- తాహసిల్దార్ సురగి సైదులు గౌడ్ .**

నేరేడుచర్ల జూన్ 18( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో భూ-భారతి రెవెన్యూ సదస్సులు రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేశారు దిర్శించర్ల గ్రామం రెవెన్యూ పరిధి చాలా ఎక్కువగా గ్రామాలు కందుల వారి గూడెం చెవ్వూరుగూడెం, కోటయ్య గూడెం, రోల్లవారిగూడెం చిట్టెప్పు వారి గూడెం, పులగం బండ తండా,ఆమ్లెట్ గ్రామాలు ఉండటం వలన రైతులకు భూమి సమస్యలు ఎక్కువగానే ఉన్నాయి . వాటిని పరిక్షించుకోవడం కోసం రైతులు భారీగా తరలివచ్చారు. రైతుల భూమిసమస్యలు భూ-భారతి తోనే పరిష్కారం అవుతాయని రైతులందరూ భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను అందించి వివరణ చెప్పి భూభారతి రెవెన్యూసదస్సులోసమస్యనుతీర్చుకోగలరని రైతులకు తెలిపారు. ఈరోజు భూ-భారతి రెవెన్యూ సదస్సు చివరి రోజు కావడం వలన దిర్శించర్ల మేజర్ గ్రామం లో ఐదు ఆమ్లెట్ గ్రామాలు



రెండు గ్రామపంచాయతీలు ఈ రెవెన్యూ పరిధిలో ఉంటాయి భూ-భారతి తి రెవెన్యూ సదస్సులో సుమారు 500 నుంచి 600 దరఖాస్తులు రావడం జరిగింది . వాటిని పరిశీలించి భూమి సమస్యలు తీరుస్తామని తహసిల్దార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, డిప్యూటీతాసిల్దార్ మౌనిక,ఆర్. ఐ. నరసయ్య,సీనియర్



అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ సందీప్, కంప్యూటర్ ఆపరేటర్ రాము, , భూ భారతి కంప్యూటర్ ఆపరేటర్ గణేష్, సర్వేయర్ గాయత్రి ,పహొఆర్ఏలు రాజు, జయమ్మ, పద్మ, ప్రసాద్, దేవయ్య,రామకృష్ణ సురేష్,పహొవిన్యూ సిబ్బంది రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ లోకల్ ఆటో యూనియన్ సభ్యులకు పీసీ నెంబర్ పంపిణీ చేసిన సీఐ చరమందరాజు



హుజూర్ నగర్ జూన్ 18 నిజం చెపుతాం న్యూస్ ఏఎన్టియుసిఅనుబంధం ఏఐ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు ఆటోలకి పి సీ నెంబరపంపిణీ చేశారు సిఐచరమంద రాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ ఆటో కార్మికులకు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని అలాగే కాకి చొక్కా ధరించాలని నియమ నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు ప్రతి ఒక్క ఆటో కార్మికుడు క్రమబద్ధంలో ఆటోను నడుపుకుంటూ జీవనం గడుపుతున్న ఆటో కార్మికులకు నియమ నిబంధనలు తెలిపారు హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో కార్మికుడు నియమ నిబంధనలతో గవర్నమెంట్ చట్టప్రకారంగా ఆటో కార్మికులు క్రమశిక్షణలో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో%×% ఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య ఐ ఎన్ టి యు సిహుజూర్నగర్ బ్లాకు అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాముఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ ఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ పెట్టి వెండర్స్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్ హుజూర్నగర్ పట్టణ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల పూడి యోహాన్ హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొట్టేముక్కల రాము మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే ముస్తఫా ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ రఫీ ఉపాధ్యక్షులు వెంకన్న లింగరాజు కోశాధికారి కోళ్లూరు రాము యూనియన్ నాయకులు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగవిరమణ పొందిన భోగాల విజయలక్ష్మి.

**- ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం శాలవాతో సత్కరించిన.**
**- మండల విద్యాధికారి పుట్లూరు నర్సిరెడ్డి.**

నేరేడుచర్ల జూన్ 18(నిజం చెపుతాం న్యూస్):పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు రికార్డ్ అసిస్టెంట్ గా 18 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన భోగాల విజయలక్ష్మి మే 31న ఉద్యోగవిరమణ పొందిన సందర్బంగా ఈరోజు పాఠశాలనందు పదవి విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి పుట్లూరు సత్యానారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు మొమెంటో శాలువా పూల దండలతో ఘనంగా సత్కరించారు పాఠశాల నందు రాత్రి కాపలాధారుగా




పదోన్నతి పై రికార్డ్ అసిస్టెంట్ గా ఇదే పాఠశాలలో 18 సంవత్సరాలు సేవలందించడం అరుదైన అవకాశం గా భావించి అవిరల సేవలందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు పి వీరబాబు,ఎం సైదులు,రషీద్ ఖాన్, జానకి రాములు, కెవి రావు, అన్నపూర్ణ,నరసింహారావు, భానుమతి,



నాగమణి,హ్రషోన్ఎన్, వి జానయ్య,కొణతం వెకటరెడ్డి,బాలు,బికోజి,ఎంయాదగిరి,రామ్మూర్తి,కట్టా శ్రీనివాస్ రెడ్డి,కే శ్రీనివాసరావు, లాల్ సాహెబ్, సరస్వతి,వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత కేకేఆర్ యూత్

హుజూర్ నగర్ జూన్ 18 నిజం చెపుతాం న్యూస్క్రీ డలు మానసిక ఉల్లాసానికి శరీర ధృఢత్వానికి తోడ్పడతాయని అన్నారు హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది సాము రామిరెడ్డి.ఎన్ఎస్పి క్యాంప్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ధారా రాంబాబు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠతతో ముగిసింది. హుజూర్నగర్ కు చెందిన కేకేఆర్ యూత్ సామల రామ్ రెడ్డి యువసేన మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కేకేఆర్ యూత్ విజయం సాధించి ప్రథమ బహుమతి గెలుచుకుంది.మంగళవారం టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ఆర్గనైజర్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది సామల రామిరెడ్డి పాల్గొన్నారు.మొదటి బహుమతి గెలుచుకున్న కేకేఆర్ యూత్ కెప్టెన్ గుంజ పిచ్చయ్య టీం సభ్యులకు 50 వేల రూపాయల నగదు మరియు రాంబాబు మెమోరియల్ కప్పును అందించారు. ద్వితీయ బహుమతి గెలుచుకున్న సాముల రామిరెడ్డి యువసేన కెప్టెన్ కర్నె కృష్ణ కు 30 వేల రూపాయలు మరియు రన్నరప్ కప్పును అందించారుమూడో బహుమతిని మఠంపల్లికి చెందిన మట్టపల్లి రావు యూత్ గెలుపొందగా నాలుగవ బహుమతి 11 బుల్లెట్స్ టీమ్ గెలుపొంది బహుమతులను అందుకున్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది రామిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి తోడ్పడతాయని యువతి యువకులు క్రీడల్లో రాణిస్తూ సొంత ఊరికి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. యువత చదువులు నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతమైన చదువులు చదివి మంచి ఉద్యోగ



అవకాశాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ గొల్ల గోపు నవీన్ కుమార్ అడ్వకేట్, రాజాలి బాబా, కర్నే కృష్ణ మరియు సీనియర్ క్రీడాకారులు అడ్వకేట్ కుక్కడపు నరసింహారావు, పండ్ల హుస్సేన్, దేవి శెట్టి రవి టీచర్ టీచర్, దొంతగాని భాస్కర్, శ్రీకాంత్, కిరణ్, హనీ, సలీం, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు

**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



భద్రాచలం జూన్ 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ని ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మరియు రంప చోడవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి రంపచోడవరం 2 నియోజకవర్గం లో పార్టీ యొక్క కార్యక్రమాల గురించి మరియు ప్రజా సమస్యల గురించి ఎటపాక మండల నాయకులను అడిగి తెలుసుకున్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి.....!

**- ఏజే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి**




భద్రాచలం జూన్ 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు.బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత . వహించగా ఏ జె. రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సమ్మెలో అనేక కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మె జయప్రదం కోసం ఉద్యోగులు కార్మికులలో పారిశ్రామిక ప్రాంతాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని ఏ. జె. రమేష్ కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి జి పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, కే ప్రతాప్, చంటి, ఎన్ వెంకటలక్ష్మి, పి శివమ్మ, యు రమా, ఎన్ సంతోష్, పి బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్మానించిన భద్రాచలం పుర ప్రముఖులు

భద్రాచలం జూన్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పురప్రముఖుల ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నల్లపు దుర్గాప్రసాద్,ని భద్రాచలం లోని ఆకుల సత్యనారాయణ,ఇంటివద్ద ఘనంగా సన్మానించడంజరిగింది.ఈకార్యక్రమంలో.ఆకులసత్యనారాయణ,తూమ్మచంద్రశేఖర్,జగదీష్,సత్యనారాయణ,శంకర్రావు, గంగాధర్ రావు,శ్రీధర వెంకటరామయ్య,వెంకట్ సూర్యనారాయణ, నరసింహారావు, శ్రీనివాసరావు,రాము, రామలింగయ్య, శివ, వెంకటేశ్వర్లు,రాజేంద్రప్రసాద్,సురేంద్ర రెడ్డి, నల్లపు మల్లికార్జునరావు, జనుమూరి ప్రభాకర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం సబ్ ట్రెజరీ కార్యాలయమునకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారిచే కుర్చీలు వితరణ

భద్రాచలం జూన్ 18 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎస్ టి ఓపరిధిలోఉద్యోగులు,ఉపాధ్యాయులు,రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈ కార్యాలయము నుండే,చర్ల,దుమ్మగూడెం,భద్రాచలం,బూర్గంపహాడ్, కూనవరం, చింతూరు,వి ఆర్ పురం.తదితర మండలాలలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు మంజూరి చేస్తారు.ఆక్రమంలో అనేకమంది పెన్షనర్లు కార్యాలయమునకు వచ్చిన సందర్భంలో కూర్చునుటకు కుర్చీలు తగినంతగా లేనందున వారు కూర్చునుటకు మరియు వివిధ సంఘాల నాయకులు ప్రాతినిధ్యము చేయు సందర్భంలో కుర్చీలు లేనందున గమనించి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన కమిటీ నుండి పది (10) కుర్చీలను బుధవారంసబ్ ట్రెజరీ ఏటీవో విష్ణు రావు.ఎస్ టి ఓ టి. సుభద్ర. సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, క్రాంతి కుమార్. కొండారెడ్డి. గార్లకు అందజేయమైనది.ఈ కార్యక్రమం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు డి శివప్రసాద్ ఎస్ రాజబాబు. మాదిరెడ్డి రామ్మోహనరావు. సీత్య నాయక్. సూరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొని కుర్చీలు అందజేశారు.




# పినపాక తోగ్గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**- ముఖ్య అతిథి ఈ.బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తొగ్గూడెం ప్రాథమిక పాఠశాలలో మాతృ అభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున విద్యార్థులకు నోటుబుక్స్ మరియు ఇతర విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పినపాక ఎస్ఐ రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విద్య ప్రతి ఒక్కరి హక్కు. గ్రామీణ విద్యార్థులు ముందుకు రావాలి. వారి భవిష్యత్తు మెరుగవ్వాలన్నదే మా లక్ష్యం” అని అన్నారు.మాతృ అభి ఫౌండేషన్ తరపున నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రశంసించారు. విద్యార్థుల్లో ఆనందం నెలకొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

**- మూడు రోజుల్లో 86.92 లక్షల ఎకరాలకు 5,215 కోట్లు రైతుల ఖాతాల్లో వేసాం**

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



బోనకల్, జూన్ 18. నిజం చెపుతా%శీ%:9 రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పదేళ్లు పరిపాలించిన వారు వరి వేస్తే ఉరే అన్నారు, మేము వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు. వరితోపాటు ఇతర పంటల ఉత్పత్తి రాష్ట్రంలో గణనీయంగా పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ దొంగ దీక్షలు దొంగ నిరసనలు

**- కోట్లలో అభివృద్ధి పనులు జరుతుంటే నిద్రపోతున్నారా**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్చుకోలేక తట్టుకోలేక ఉనికి కాపాడుకోవడం కోసం ధర్నా నిరసన కార్యక్రమం చేయడం సిగ్గుచేటు మణుగూరు మున్సిపాలిటీలలో మరియు గ్రామ పంచాయతీలలో మునుపెన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పట్టణం వరద ముంపుకు గురి కాకూడదని ప్రధాన ఉద్దేశంతో కట్టువాగు, మొట్ల వాగు, కోడిపుంజుల వాగు ల పై ప్రణాళికలను రూపొందించి కోట్ల రూపాయలను వెచ్చించి పూడిక తీత పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్నటువంటి ప్రజా నాయకుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గత మీ పాలనలో మణుగూరు మండలాన్ని అంధకారంలోకి నెట్టి దోచుకోవడం దాచుకోవడం సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధిపై శ్రద్ధ పెట్టని మీరు ఈరోజు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులతో పలుమార్లు రివ్యూలు ఏర్పాటు చేసి అభివృద్ధికి సంబంధించిన పనులను కాంట్రాక్టర్లను ప్రోత్సహించి పనులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ మండల అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్న ప్రజా నాయకుడు మరియు ప్రజా ప్రభుత్వం పైన కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం పైన నిందలు వేస్తూ దొంగ నిరసనలకు పునుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు ప్రజలు అంత గమనిస్తూనే వున్నారు తగిన బుద్ధిచెపుతారు అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలియజేశారు.

# ఉరుము ఉరిమే మెరుపు వచ్చే

**- దళితులకు ఇందిరమ్మ ఇల్లు లేకపాయ**

**- అదే పాత బట్ట అవే పాత గోడలు**

తిరుమలాయపాలెం జూన్ 18 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలో ఏ గ్రామాలలో వారి పనులు కనుసైకతో నడుస్తున్న, దళిత బ్రతుకులు మారలే, ప్రభుత్వాలు మారిన వారిదే పెత్తనం, బి ఆర్ ఎస్, కాంగ్రెస్, ఏ జెండా గెలిసిన వారిదే పెత్తనం,డబల్ బెడ్ రూమ్, వారికే సొంతం, ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లులు వారికి అంకితం, ఏ నాయకుడు గెలిచిన వారి పక్కనే ఉంటారు, వారిదే చెప్పిందే మాట చేసిందే పని, ఇంకెన్నాళ్లు ఈ దిగజారిన బతుకులు, గత ప్రభుత్వంలో దళిత బంధు లేకపోయే, ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేకపాయ, ఉచిత పథకాలు వచ్చిన అవి వారికే సొంతం, ఊసరవెల్లి రంగుల మార్చినట్టుగా ఆ కార్యకర్తలు జెండాలు మారుతున్న నాయకులు మాత్రం గమనించరు, అన్ని ఉన్నోడికే పథకాలు ఏ పథకమైన వారి చెప్పిన వాళ్లకి , అక్కడక్కడ గ్రామాలలో నిరుపేదలు ఎవరు, వారిని ఎవరైనా గుర్తించిన నాధుడు లేకపోయే, అన్ని ఉన్నోడికే ఇచ్చిన తర్వాత, ఇంకేముంది మాకు అని దిగజారుతున్న కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులు అన్నమాట లేకుండా చేస్తానన్న, కాంగ్రెస్ నాయకులు, ఒక్కసారి వారిని గమనిస్తే, వారి బతుకులు ఎలాంటివి వారు ఎలాంటి వాళ్ళు అన్నది తెలిసి వస్తుంది, కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తల మీద ఉన్న దృష్టి, దళితుల మీద ఉంటే బాగుంటుంది, చినుకు పడితే చిత్తడి చిత్తడి, అలాంటి బ్రతుకులు వారివి,

# దామరతోగులో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

– ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 18 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు.అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు.మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు.ఇల్లందు డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు.వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు డిఎస్పి చంద్రబాను తమ చేతుల మీదుగా అక్క నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు.పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు.మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,ఎస్సై రవూఫ్ మరియు గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు

### - జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ ఏ మరియాదాస్



గరిడేపల్లి జూన్ 18 (నిజం చెపుతాం)కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో బుధవారం నాడు డబ్ల్యూ డి ఆర్ ఏ (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) %ഠ% ఎన్ డబ్ల్యు ఆర్ (నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. బుధవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ నుండి జాయింట్ డైరెక్టర్ డా ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు. పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. అలాగే రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. అనంతరం రైతుల బృందంను నేరెడుచర్ల లో గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులను సందర్శిప చేసి ధాన్యం నిల్వ యాజమాన్యం గురించి ప్రాక్టికల్గా అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, టి మాధురి, సి హెచ్ నరేష్ మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలే పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు

### - అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 18(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శాస్త్రినగర్ లో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలే పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు కావున అంగన్వాడి కేంద్రాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ మొత్తం లో దృష్టి పెట్టమని అన్నారు ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దుతున్నాం అందుకు అనుగుణంగానే పాఠశాలలో పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థులకు నోటు పుస్తకాలను, యూనిఫాంలను పాఠశాల ప్రారంభం రోజే విద్యారులకు అందిస్తున్నాం అని అన్నారుపాఠశాలలోనే కాకుండా అంగన్వాడీ కేంద్రంలో కూడా నూతనంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త పద్ధతిలో అంగన్వాడీ పిల్లలకు కూడా యూనిఫాంలను ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యంగా పటిష్టంగా ఉండాని ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచించి ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి బుధవారం రోజున గుడ్డు బిర్యానీ కూడా అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారుఅనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి పిల్లలకు ఎగ్ బిర్యానీ ఎమ్మెల్యే వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రాజేష్ చౌహాన్ మున్సిపల్ కౌన్సిలర్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,పండరిరెడ్డి, ముంతాజ్ సెట్,రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు, అవుటి శంకర్ ముదిరాజ్, సర్దార్ నాయక్, నర్సింలు,అంగన్వాడి అధికారులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్సు ట్రైనింగ్ సర్వేల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



జనగాం జిల్లా జూన్ 18 ( నిజాం చెప్తాం):జనగామ జిల్లాలోని యశ్వంతపూర్ గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్నటువంటి లైసెన్స్ ట్రైనింగ్ సర్వేల శిక్షణ శిబిర%శి% లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫీల్డ్ లో అభ్యర్థులను కలిసి బాగా నేర్చుకోవాలని అభ్యర్థులందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి మరియు మండల సర్వేయాలు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రాణి అహల్యా బై హొల్కర్ త్రి శతాబ్ది జయంతి వేడుకలు




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18( నిజం చెపుతాం)రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి మరియు రాణి అహల్య బాయి హొల్కర్ త్రి శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల నారాయణపేట యందు మాతృ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో మాన్యశ్రీ లింగం సుధాకర్ రెడ్డి గారు విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి మార్గదర్శనం చేస్తూ రాణి అహల్యబాయి హిందూ సమాజానికి చేసిన సేవలు మరియు దేవాలయల రక్షణ, వారి యొక్క జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను తెలియజేశారు. మన యొక్క సంతానమునకు సంస్కారాలను నేర్పించే బాధ్యత కుటుంబంలో అందరికంటే కూడా తల్లిపాత్రే ఎక్కువ అని తెలియజేశారు. ఒక సంస్కారవంతమైన కుటుంబ నిర్మాణంలో మహిళ యొక్క ఆదర్శవంతమైన పాత్ర గురించి నొక్కి వక్కాణించారు. మన యొక్క హిందూ సమాజంలో సతీసహగమనము అనే ఆచారం లేదు. కానీ చరిత్రను వక్రీకరిస్తూ సతీసహగమనమును మన సమాజానికి అంటగట్టారు. దుర్మార్గులైన ముస్లిం ముష్కరుల నుండి తప్పించుకోలేని పరిస్థితులలో మాత్రమే సతీసహగమం చేసేది. బాల్యవివాహాలు కూడా మన యొక్క సంస్కృతి కానే కాదు. దుర్మార్గులైనటువంటి పరాయి పాలకుల నుండి మన ఆడపిల్లలను రక్షించుకొనుటకు మాత్రమే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా ఆ విధంగా జరిగేది. పూర్వం మన ఆదర్శ మూర్తులైనటువంటి సీత, సావిత్రి, అనసూయ వీరికి బాల్య వివాహాలు జరగలేదు. అందుకనే మన సమాజంలో ఈ యొక్క ఆచారం లేదు. పాశ్చాత్య చరిత్రకారులు అంటగట్టిన విషయమే. ఇప్పుడు మన హిందూ సమాజంపై కాశ్మీర్లో, బీహార్లో, కేరళలో దాడులు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్నాయి కదా ఇక్కడ మనకేమి సంబంధం అనుకుంటే అది రేపటికి మన వరకు కూడా వస్తుంది. కావున ఈ ముప్పును ముందుగానే మనం గ్రహించి మన యొక్క సంతానమును జాగ్రత్తపరచవలసిన అవసరం తల్లులపై ఎంతో ఉంది. మన చిన్నారి పసి పిల్లలకు బూచి, దొంగోడు, దయ్యం అని భయపెట్టించి పిరికిపందలుగా తయారు చేస్తున్నాం. అలా కాకుండా రాణి రుద్రమ దేవి, ఝాన్సీ రాణి, సీతాదేవి, జిజియా మాత వంటి వారి జీవిత చరిత్రలను తెలియజేస్తూ మన యొక్క పిల్లలను ధైర్యవంతులుగా తయారు చేయాలి. నేటి ఆధునిక కాలంలో టీవీ, సెల్ ఫోన్లకు బానిసలు అవుతున్న మన సంతానానికి వాటిని దూరంగా పెట్టి, నీతి కథలు తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలోని సంఘటనాలపై అవగాహన పరుస్తూ మన సంతానమును జాగృతం చేయవలసిన అవసరం మనందరిపై ఉందని తెలియజేశారు. దీనిలో భాగంగానే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మరియు శ్రీ సరస్వతీ శిశు మందిరాలు ఇలాంటి మాతృసమ్మేళన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మహిళలలో చైతన్యం తీసుకురావడం జరుగుతుంది. అందుకే ఇలాంటి కార్యక్రమాలను దేశమంతా ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాము. చదువుకున్న స్త్రీలు ఉద్యోగం చేస్తూ కుటుంబ నిర్వహణను కూడా సమర్థవంతంగా చేయగలరు. అందుకే పూర్వం కైకేయి, రాణి ఝాన్సీ అవసరమైన సమయంలో కత్తి పట్టి యుద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి కంటే ముందు శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల యందు నూతన ప్రార్థన మందిరం (సెమినార్ హాల్) ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ్ అధ్యక్షులు శ్రీ ఓబుగారి శ్రీనివాసయ్య గారు, విభాగ్ కార్యదర్శి శ్రీ కుంటి ఎల్లప్ప గారు, పాఠశాల అధ్యక్షులు శ్రీ కొత్త కాపు రతంగ పాండు రెడ్డి గారు, శ్రీ నాగురావ్ నామాజి గారు భాజపా రాష్ట్ర నాయకులు, శ్రీ మద్ది అనంత రెడ్డి గారు విభాగ్ ఉపాధ్యక్షులు, శ్రీ లక్ష్మయ్య గౌడ్ గారు విద్వత్ పరిషత్ విభాగ్ కన్వీనర్, శ్రీ గోపన్ బాయ్ బాలరాజు గారు శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు, శ్రీ దూస సీతారాములు గారు జిల్లా కార్యదర్శి, మాతృమండలి అధ్యక్షురాలు శ్రీమతి జయశ్రీ గారు, డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి గారు ఆర్ఎస్ఎస్ నగర సంగచాలక్ మరియు రామాలయం పాఠశాల అధ్యక్షులు, డాక్టర్ కోరం కృష్ణారెడ్డి గారు అశోక్ నగర్ పాఠశాల అధ్యక్షులు, శ్రీ సరస్వతి విద్యాపీఠం విభాగ్, జిల్లా మరియు నాలుగు పాఠశాలల ప్రబంధకారిణి సభ్యులు, సమితి సభ్యులు, వివిధ పరివార క్షేత్ర సభ్యులు మరియు 400 మంది మాతృమూర్తులు ఇట్టి కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది.

# ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 18(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలోబుధవారం రోజు మెగా రక్తదాన శిభిరం ప్రారంభించి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది కీ అభినధించారు. రక్తదానం%శ్రీ% నలుగురు ప్రాణాలను కాపాడటానికి ఉపయోగం అని ఇలాంటి కార్యక్రమలు చేయటం మన నారాయణఖేడ్ ఎస్బిఐ శాఖ పేరును రాష్ట్రస్థాయిలో నిలుస్తుంది అని వారికీ అభినందించారు.బ్యాంకు సిబ్బంది మేనేజర్ పిసిఆర్ గారికి శాలువాతో సన్మానం చెసినారు. బ్యాంకు వారికీ ధన్యవాదములు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు మాధవ్ రావు మాజీ ఎంపీపీ, సంజీవ్ పాటిల్ మాజీ సర్పంచ్,రాంరెడ్డి, బీ రాజు, తుకారాం, శేఖర్ సర్.రాజు,వెంకట్ రెడ్డి . తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు




జన్నారం , జూన్ 18 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల పోలీస్ స్టేషన్ లో బదిలీ పై వచ్చి బాధ్యత లు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గొల్లపెల్లి అనూష ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హార్దిక శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగం రవి , కుడుకల రాజు , వెంకటేష్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన చట్టం సదస్సు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 18(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడ వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో ఆర్డీఓ అశోక చక్రవర్తి , నారాయణఖేడ్ మండల తహశీల్దార్ హసినబేగం, డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ తజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, కొండ రెడ్డి మాజీ ఎంపీటీసీ, మున్సిపల్ అధికారులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# జన్నారం జీసీసీ ఇంచార్జ్ మేనేజర్ గా మర్రిపెల్లి రాజ్ కుమార్ నియామకం !



జన్నారం , జూన్ 18 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండల జీసీసీ ఇంచార్జ్ మేనేజర్ గా మర్రిపెల్లి రాజ్ కుమార్ ను నియమిస్తూ ఐటీడీఏ పీఓ కుష్బుగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్ కుమార్ బుధవారం ఉదయం జీసీసీ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. వసతి గృహాలు ప్రారంభమైనందున నాణ్యమైన సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటానని వారు తెలిపారు.

# చందానగర్ లో విషాద ఘటన...



శేరిలింగంపల్లి, జూన్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి విషాద ఘటన జరిగింది. శామీర్పేటలోని పెట్రోల్ బంక్ లో పని చేస్తున్న ఆమ్రేష్ ( 28 ) నాలాగురు స్నేహితులతో కలిసి గిడంగి కల్లు కాంపౌండ్కు వెళ్లడు. ఓ యువతీపై జరిగిన చర్చలో వాగ్వాదం పెరిగి స్నేహితులు ఆమ్రేష్ పై దాడి చేశారు. గాయాలు కారణంగా అమ్రేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# షాద్ నగర్‌లో ప్రైవేట్ స్కూల్స్ దందాలు

### - ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం



షాద్ నగర్ జూన్ 18( నిజం చెపుతాం)బీ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల దందాలు నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి మనోహర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి. నోట్‌బుక్స్ ఖర్చు – ఒక ఆందోళన ప్రైవేట్ స్కూల్స్ తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక స్కూల్ అందించే నోట్‌బుక్ ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది....షాద్ నగర్ లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వారికీ ఎలా నచ్చితే ఆలా ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు మా దగ్గరే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బంది కలుగజేస్తున్నారు... మరియు ఒక పేరుతో పెర్మిషన్ తీసుకొని ఇంకో పేరు పెట్టి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు కాబట్టి ఎంఈఓ ఈ విషయాలపై వెంటనే స్పందించాలి అని లేకుంటే ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# టిఎస్ఎస్ఓ నూతన అధ్యక్షుని నియమాపకం



మాడ్గుల జూన్ 18 (నిజం చెపుతాం):టిఎస్–ఎస్ఓ రాష్ట్రస్థాయి సమావేశం బుధవారం ఆమనగల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపాలిటీ నూతన అధ్యక్షునిగా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన బద్ధి రాజును టిఎస్ఎస్ఓ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి మీసాల చిక్కి,టిఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు శివరాజ్,ధనుష్, సాయి,శివ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థి ప్రతిభ పురస్కార అవార్డు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18 ( నిజం చెపుతాం) తేదీ 18–06–2025 బుధవారం అంజన గార్డెన్ నారాయణపేట లో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా బహుమతి పురస్కారాలు ఇవ్వడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థి కే మనీషా మరియు హారిక హారిక కు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి కి శాలువతో మరియు విద్యార్థులకు మెమొంటో ప్రశంసా పత్రము మెడల్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి టి ఎస్ జిల్లా అధ్యక్షుడు కే జనార్దన్ రెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



మాడ్గుల జూన్ 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వర్షాకాలం రైతుబంధు నిధులు రైతు ఖాతాలో జమ చేసిన సందర్భంగా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్, నాయకులు గౌని అరవింద్ గౌడ్, ఎమ్మె శ్రీను, కాట్ల అచ్చయ్య,మెట్టు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాల నూతన గదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రం పత్తి బజార్ లోని పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ స్థలంలో ఏర్పాటు చేస్తున్న పోలీస్ జాగిలాల నూతన గదులను మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 04 పోలీస్ జాగిలాలు సపరేటు గా వాటి సౌకర్యార్థం అధునాతనంగా నూతన గదులను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీస్ జాగిలాల ఆరోగ్యం, భద్రత, శుభ్రత ను దృష్టిలో ఉంచుకొని సపరేట్ గా గదుల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని, వాటికి తగిన వెలుతురు ఉండాలే చూడాలని, డాగ్స్ వాషింగ్ కి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి సరైన డైట్ పాటిస్తూ, ప్రతిరోజు ఎక్ససైజ్ చేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ. నరసింహ, హెడ్ కానిస్టేబుల్ రాములు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

### - కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదెమోని దళపతి గౌడ్..







మాడ్గుల జూన్ 18 (నిజం చెపుతాం): ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదెమోని దళపతి గౌడ్ తమ ఇద్దరు కుమారులలు ధీరజ్ గౌడ్,దీక్షిత్ గౌడ్ లను ఆయన స్వగ్రామం ఇర్విన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల పిల్లల అభ్యున్నతి కోసం ప్రభుత్వ బడులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఆధునిక వసతులు కల్పించి పేద విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం బడులపై నమ్మకం ఉంచుకొని లక్షల రూపాయలు దుర్వినియోగం చేసుకోకుండా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు. విద్యా వ్యవస్థ పై ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య,బొడ్డు శంకర్, సయ్యద్ సలీం,బావండ్లపల్లి కోటేష్,సయ్యద్ జాఫర్,శౌరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి సిబస్టాండ్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18 ( నిజం చెపుతాం) జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట ఆర్టీసీ బస్టాండ్ లో, ప్రధాన చౌరస్తాలలో దొంగతనాలు నిర్మూలించడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ తో పోలీస్ కానిస్టేబుల్ లు సంతోష్, గోపాల్ తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి, దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రైతు భరోసా పథకం దరఖాస్తుల స్వికరణకు గడువు తేది

అల్లాదుర్గం జూన్ 18 (నిజం చెప్తా) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వానాకాలం 2025 కు గాను రైతు భరోసా పథకం కింద ఎకరాకు 6000 వెయిల రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం చేస్తున్నది. జూన్ 5 వ తేది లోపు ప్రభుత్వం జారీ చేసిన సాగు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులందరూ, ఈ పథకానికి అర్హులు. కావున ఈ అవకాశం ఈ నెల 20 వ తేది వరకు మాత్రమే కలదు. కావున రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో పాటుగా దరఖాస్తు పారాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలి. ఇంతకు ముందు రైతు భరోసా అందుతున్న రైతులు మరల దరఖాస్తు ఇవ్వవలసిన అవసరం లేదు. అల్లదుర్గ్ మండలంలో సుమారుగా 366 మంది కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు జరి చేయడం జరిగింది. ఇందులో 166 మంది దరఖాస్తు చేసుకవాలసిందిగా కోరడమైనది. మన మండలంలో వానాకాలనికి రైతు భరోసా నిధులు ఎకరాకు 6000 చొప్పున ఎప్పటి వరకు 10148 మంది రైతులకు గాను 6417324 రూపాయలు రైతుల ఖాతాలో జామచేయబడినదని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ అన్నారు)

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలి




తుంగతుర్తి జూన్ 18 నిజం చెపుతాం తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలని సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో కోరారు. బుధవారం తుంగతుర్తిలో వారు మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవిని ఇంతవరకు ఎస్సీలకు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే సామేలు చొరవ తీసుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన చింతకుంట్ల వెంకన్న కేటాయించాలని కోరడం జరిగింది, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, అబ్దుల్, మల్లెపాక సుమన్, పరుశురాములు, బొంకూరి జలంధర్, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల మైసయ్య, చింతకుంట్ల నగేష్,కొండగడుపుల నవీన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచర్ షాప్ ప్రారంభం

### - నిరుపేదలకు జీవనోపాధికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డి








ఆత్మకూర్ (ఎం) జూన్ 18 (నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన మంగ జానయ్య గత కొన్ని సంవత్సరాలనుండి చిన్న పంచర్ షాపు పెట్టుకొని జీవనం గడుపుతున్నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో పెద్ద పంచర్ షాపు ఈరోజు ప్రారంభించడం జరిగింది మంగ జానయ్య కి పంచర్ షాపు డబ్బా చేయించి జీవనోపాధికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంగ జానయ్య మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ ఆపదలో ఉన్న వారికీ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాట వెంకన్న సోలిపురం వెంకట్ రెడ్డి,గుణవేణి స్వామి మంగ శ్రీనివాస్,పెసరకాయల నర్సిరెడ్డి, గుర్రం మల్లేష్ మేడి శ్రీనివాస్,దండు ప్రసన్న దండు రమేష్,యాట మల్లేష్ దండు నరేష్,మచ్చగిరి దండు హరీష్ దండు నవీన్,శశి కుమార్ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన హనుమంత రెడ్డి...



గండిపేట్, జూన్ 18 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖ నూతన మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని హనుమంత రెడ్డి తోపాటు మిత్రులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ని శాలువాతో ఘనంగా సత్కరించి, సౌహార్దపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువతకి రాజకీయ అవకాశాల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్త హనుమంత రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..."సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేయాలి, యువతకు రాజకీయ, ఆర్థిక రంగాలలో అవకాశాలు కల్పించగలగాలి" అని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పాం సాగు రైతుకు వరం : జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి.



తుర్కపల్లి, జూన్ 18(నిజం చెపుతాం) : ఆయిల్ పాం సాగు రైతుకు వరం అని జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ఫామ్ ఆయిల్ తోటలో గింజలను మొదటి కటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ పాం సాగు విస్తరణ పెంచాలి.ఆయిల్ పాం రైతులకు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అండగా ఉంటుంది అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు రైతులకు చాలా సబ్సిడీ లు ఇస్తునాయని,రైతు లు ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చేర్మన్ నర్సింహా రెడ్డి, పడాల చంద్రం, బోరెడ్డి రాంరెడ్డి, కల్లూరి నర్సింహారెడ్డి,గిద్దె కరుణాకర్,అధికారులు జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ ఖాజా మోహినుదిన్, జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, మండల ఆఫీసర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ట్రస్టు సహకారం:రవి







సంస్థాన్ నారాయణపురం,జూన్18,(నిజం చెపుతాం):రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి మాట్లాడుతూ,బీదరికంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ట్రస్టు లక్ష్యం అని అన్నారు.తాను మానవసేవయే భగవంతుని సేవగా భావిస్తానని తెలిపారు.క్రమశిక్షణతో,అంకిత భావంతో చదువుకొని రేపటి తరానికి మార్గదర్శకులు కావాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో కన్నా పల్లెల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టుదల ఎక్కువ అని పేర్కొన్నారు.మండల అభివృద్ధి అధికారి కే.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు విశ్రమించకుండా శ్రమించాలని,చక్కటి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రజల,దాతల సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని అన్నారు.సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ,విద్యార్థులు ప్రశ్నించే తత్వమును వర్చుకోవాలని,గురువులను గౌరవించాలనీ,దేశభక్తిని అలవర్చుకోవాలని,సౌశీల్యమును పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,ఉదయ,కేజీబీవీ ఎస్ ఓ శివరంజని,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్నే శివారెడ్డి,సుక్క సుదర్శన్,ఆముదాల పరమేష్ తదితరులు,పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ని పరామర్శించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .



తుర్కపల్లి, జూన్ 18(నిజం చెపుతాం) : యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని బుధవారం నాడు మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగాఇటీవల ప్రమాదం జరిగి,కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని స్వగృహంలో కోలుకుంటున్న మాజీ ఎంపీటీసీ ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే గాయం నుంచి పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల్లోకి వెళుతారని, బీర్ల అయిలయ్య ఆత్మస్థైర్యాన్ని నింపారు.

# చౌటుప్పల్ పట్టణంలోని నారాయణ,శ్రీ చైతన్య, అంబిటస్ స్కూళ్లపై బిఆర్ఎస్వి ఫిర్యాదు



చౌటుప్పల్,జూన్18 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రం కంచరకుంట్ల కాలనీలోని నారాయణ మరియు 13వ వార్డులో శ్రీ చైతన్య,అంబిటస్ స్కూల్ భవనాలకు పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కే. నర్సింహారెడ్డికి బిఆర్ఎస్వీ నేతలు బుధవారం ఫిర్యాదు చేశారు.సమాచార హక్కు,విద్యా హక్కుల చట్టం ప్రకారం ఈ అక్రమ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్,ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి,బిఆర్ఎస్వి నాయకులు గంగాదేవి శివ, నోముల సుకుమార్ రెడ్డి మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నడుస్తున్న శ్లోక స్కూల్ పై డిఇఓ చర్యలు తీసుకోవాలి

**- పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్**



జడ్చర్ల మే18, (నిజం చెపుతాం)అఖిల భారతి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో శ్లోక హైస్కూల్లో అక్రమంగా అమ్ముతున్నటువంటి పుస్తకాలు, మరియు నోటుబుక్కులు, డైరీలు, సిస్ చేపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా నడుపుతున్నటువంటి స్కూల్, మరియు మౌలిక సదుపాయాలు లేకున్నా, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, కేవలం అడ్మిషన్ల కోసం ప్రైవేటు యాజమాన్యాలు తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారు. అదేవిధంగా బుక్స్,బెల్టు, బ్యాచ్ అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందిగా గురిచేస్తున్నారు. జిల్లా కేంద్రంలో కొత్తగా వస్తున్నటువంటి స్కూల్స్ ఎలాంటి మౌలిక సదుపాయాలు అనుమతులు లేకుండా, నడుస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని మండిపడ్డారు. పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయి. వెంటనే స్థానిక డిఇఓ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, విజయ్ , పాండు కృష్ణ కాంత్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు వాసాలమర్రి గ్రామానికి రానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....

**- ఆకుల ఆగవ్వకు ఇందిరమ్మ ఇళ్ల మొదటి ప్రొసిడింగ్ ఇవ్వనున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య.**

**- అడ లేక మద్దెల బాగాలేదు అన్నట్టు ఉన్నది గత పాలకుల ప్రవర్తన.**



తుర్కపల్లి, జూన్ 18(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రోజు ఉదయం 9:00 గంటలకు ఆదాయం మరియు గృహనిర్మాణం సమాచార,ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామంలో 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులను పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంలో వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని కోరగా అధికారులు వాసాలమర్రి గ్రామంలో సర్వే చేసి రిపోర్టు ఇచ్చారని, రేపు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు.వాసాలమర్రి గ్రామాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేస్తానని చెప్పి వదిలేసారాని అన్నారు .కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వాసాలమర్రి గ్రామంలో సుమారు 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు..వాసాలమర్రి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కి అల్లనేరడి పళ్ళు ఇచ్చిన ఆగం అయినా అగవ్వ కు మొదటి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. కులగొట్టిన వాసాలమర్రి గ్రామాన్ని రేవంత్ రెడ్డి సహకారం తో కడుతున్నారని తెలిపారు.అడ లేక మద్దెల బాగాలేదన్నట్టుగా ఉన్నది గత పాలకుల ప్రవర్తన. అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారని, గతంలో మేము చేసాము మేము చేశామంటూ మంత్రముగా మంజూరి పత్రాలు ఇచ్చి ఒక్కటి కూడా ఆమె నెరవేర్చకుండా ఆగం చేసినారు ఈరోజు మేము 250 ఇండ్లు వాసాలమర్రి లో ఇస్తున్నాము మరి మేమే 450 ఇండ్లు ఇచ్చాము అని చెప్పుకుంటారేమో అనిపిస్తుంది. ప్రతిపక్ష నాయకులను చూస్తే నిజంగా సిగ్గు వేస్తుంది అంటూ ఇకనైనా మీరు మారి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రేపు వాసాలమర్రి గ్రామంలో జరగబోయే సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హన్మంతా రావు,ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,ఆలేరు మార్కెట్ కమిటీ చేర్పర్సన్ అయినాలా చేతన్య మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య,మాజి సర్పంచ్ మల్లేష్, మాజి ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, నాయకులు గడ్డమిది నిఖిల్ గౌడ్,దుర్వసులు,బాబు, సముద్రాల వెంకటేష్,నారాయణ రెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మునిసిపాలిటీ కమిషనర్ కి పిర్యాదు



సంస్థాన్ నారాయణపురం,జూన్18,(నిజం చెపుతాం): చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని కంచరకుంట కాలనీలో గల నారాయణ స్కూల్ భవనం పరిమిషన్,13వ వార్డు లో గల అంబిటాస్ స్కూల్,భవనం,శ్రీ చైతన్య స్కూల్,భావనలకు మునిసిపాలిటీ పరినిషన్ లేకుండా స్కూల్ నడుపుతున్నారు అని బిఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నల్పరాజు రమేష్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ద్వారా పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి,నాయకులు గంగాదేవి శివ,నోముల సుకుమార్ రెడ్డి,మహ్మద్ అలి,తదితరలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు స్మశాన వాటికకు భూమిని కేటాయించాలని వినతి పత్రం ఇచ్చిన మాదిగలు



మునుగోడు జూన్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో ఎస్సీ మాదిగ కులస్తులకు స్మశాన వాటికకు భూమిని కేటాయించాలని మన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని క్యాంప్ ఆఫీసులో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి ఎమ్మార్వో కి సిఫారసు చేసి త్వరలో మాకు స్థలం కేటాయించాలని ఆ తరువాత ఎస్సీ స్మశాన వాటికకు స్థానాల గది నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ లోకల్ నాయకులు మరియు బాబు జగ్జీవన్ రావు అధ్యక్షులు దుబ్బ రవికుమార్, ఉపాధ్యక్షులు పందుల వెంకన్న, ఒకటో వార్డు మాజీ వార్డ్ నెంబర్ పందుల నరసింహ, ఎస్సీ ఎస్టీ నియోజకవర్గ అధ్యక్షులు జీడిమెట్ల సులేమాన్, పందుల ఉదయ్, దుబ్బ భాస్కర్, దుబ్బ అనిల్, తీగల రవి, నారపక గాలి బాబు తదితరులు పాల్గొన్నారు...

# వికాసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం



మిడ్జిల్ మే18, (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గం , మిడ్జిల్ మండలం, అయ్యవారి పల్లి గ్రామంలో బిజెపి మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11సంవత్సరాల సుపరిపాలన, వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి, నరేంద్ర మోడీ ఇస్తున్నా ఆవాస్ యోజన పథకం కింద ఇస్తున్నా ఇండ్లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసుకోవడం బాధకరం అని అన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే, బిజెపి అభ్యర్థులను పిలిపించాలని అన్నారు. రైతుల యొక్క వడ్లను కొనుగోలు చేయలేని చేతగాని ప్రభుత్వం అని విమర్శించారు. నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ యోజన కింద రైతులకు నష్ట కలగకూడదని ఉద్దేశ్యంతో మూడు నెలల రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, కిషోర్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్రా శేఖర్ రెడ్డి, మండల నాయకుల వాసుదేవ్, భీమయ్య, ఎల్లయ్య, అంజి, హుస్సేన్, రామకృష్ణ, బాలరాజ్ గౌడ్, దేవేందర్,ఆంజనేయులు, రాఘవులు,గణేష్,రాములు, శ్రీకాంత్,శివ, చిన్న ఆంజనేయులు,శ్రీశైలం,మల్లేష్, మల్లయ్య, ప్రోలోజీ, రామచంద్రి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రత మన అందరి బాధ్యత - అది నిరంతరం ప్రక్రియ




జడ్చర్ల మే18, (నిజం చెపుతాం మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని జడ్చర్ల మున్సిపాల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత పిలుపునిచ్చారు. బుధవారం ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో నిర్వహిస్తున్న వందరోజుల ప్రణాళికలో భాగంగా 24వ వార్డు పద్మావతి కాలనీ రంగారావు తోట పరిసర ప్రాంతాలలో తడి పొడి చెత్త పైన అవగాహన ర్యాలీ మరియు ప్లాస్టిక్ నిషేధం పైన అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో అక్కడక్కడ మురుగునీరు చేరి దోమలు ప్రబులుతాయి అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మునిసిపాలిటీ వాహనంలో వేయాలి లేనిచో రోగాలు ప్రజలు అవకాశం ఉందన్నారు. 24వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే చక్కటి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నాడు సంతోషకరం అయితే మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవడం కేవలం వందరోజుల ప్రణాళికలో భాగమే కాదు మన వార్డులో ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలి దాని కోసం కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా నా సొంతంగా కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలనీలో ఎక్కడ మురుగు నీరు నిలువ ఉండనీయకుండా, చెత్తాచెదారం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలు చేపడుతున్నాను. దాంట్లో భాగంగా తాత్కాలిక రోడ్లు మరమ్మతులు, డ్రైనేజీలు వేయించడం, మరమ్మతులు చేయించడం, వీధి దీపాలు,వాటర్ లైన్ లీకేజీ మరమ్మతులు వంటివి చేస్తున్నానన్నారు. కాలనీ వాసులు కూడా తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేటి పుష్పలత చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి వార్డ్ ఆఫీసర్, రమేష్ ఆర్పిలు, సాహితీ రెడ్డి, మహిళా సంఘాలు ,కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ మే18, (నిజం చెపుతాం)ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఏనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు ఎ. అజిత పదవీ విరమణ మహోత్సవం మహబూబ్ నగర్ పట్టణం లోని జేజేఆర్ ఫంక్షన్ హాలు లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అజితకి పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాలపాటు అజిత గారు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, ఆ వృత్తికే వన్నె తెచ్చారని ఆయన అన్నారు.బాల బాలికలను భావి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత సమాజంలో టీచర్ల పైన మాత్రమే ఉంటుందన్నారు. అందుకే ఉపాధ్యాయ వృత్తి మనసా, వాచా, కర్మణా చాలా పవిత్రమైనది అని ఆయన అన్నారు . కాంపిటీటివ్ ఎగ్జామ్ లో రాణించాలంటే సోషల్ స్టడీస్ సబ్జెక్టు పాత్ర చాలా కీలకమని అలాంటి సబ్జెక్ట్ ను వారు ఎంచుకుని ఎంతోమంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే అవకాశం వారికి లభించడం అదృష్టం అని అన్నారు. అజిత గారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, సిఎంఓ బాలు యాదవ్, ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, రఘురామిరెడ్డి,వామన్ కుమార్, శ్రీనివాసులు, ఎం. కిరణ్, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను వెంటనే మూసివేయాలి



మహబూబాబాద్ జూన్,18,టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ ) లేనియెడల దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితిజిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్‌లి ఈరోజు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను మూసివేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది భూకబ్జాదారులు గిరిజన లంబాడి కుటుంబాలకు చెందిన భూములను కబ్జా చేసుకుని అందులో ఎటువంటి పర్మిషన్లు లేకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరును వాడుకొని మానుకోట గిరిజన జిల్లాలో బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను నడిపిస్తున్నారు బూటకము ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సంబంధించి జాతీయ ఎస్టీ కమిషన్ లో కేసు పెండింగ్లో ఉందన్నారు అదేవిధంగా మహబూబాద్ జిల్లా డీఈవో సంబంధిత ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం కు సోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు అయినా కూడా అవేవీ పట్టనట్టుగా బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారు పాఠశాలను నడిపిస్తున్నారు ఈ కేసు జాతీయ ఎస్టీ కమిషన్ లో పెండింగ్లో ఉండి మరియు వివాదంలో ఉన్నటువంటి భూములలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు అదేవిధంగా బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మూసివేయాలని అన్నారు ఈ శాంతియుత పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను భూక్య రవీందర్ నాయక్ కే లోతు హరినాయక్ మల్సూర్ నాయక్ రవి నాయక్ బాలాజీ నాయక్ బిక్షం నాయక్ మహేశ్వరి మహేశ్వరి అనూష రూప్లి తారాబాయి పద్మ కల్పన శాంతి బుజ్జి శారద తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



మహబూబాబాద్ జూన్, 18, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్) విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలిజిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి,డిఎన్టిపిఎస్ రాజ్ మాన్సింగ్ తండా పెద్దవంగర మండల్, ఎంపీపీ ఎస్ హజారియా తండా మహబూబాబాద్ మండల్ పాఠశాలను 12 సంవత్సరాల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ప్రోత్సాహంతో పునః ప్రారంభం చేయబడింది ఇట్టి కార్యక్రమం జరిగింది. జిల్లా పౌర సంబంధం శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందంతో మండల విద్యాధికారి బుద్ధారం శ్రీనివాస్, పెద్దవంగర మండలం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరి స్పెషలాఫీసర్ కళాధర్, అదే విధంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, మహబూబాబాద్ మండలం ఎంయుఎస్ వెంకటేశ్వర్లు, ఏసీజీ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి వారు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అందరి సమక్షంలో అద్వితీయ రీతిలో ప్రారంభించబడ్డాయి.అదేవిధంగా పిఎం శ్రీఅవతాపురం పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే పబ్లిక్ పరీక్షలు ఏ విధంగా సన్నద్ధం కావాలో ఏ రకమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్ ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలో పాఠశాలకు తప్పనిసరిగా రోజు హాజరైతే ఏ రకమైన అనుకూల ఫలితాలు విద్యార్థులకు అభ్యసనలు లభిస్తాయి ఈ విద్యా సంవత్సరం ముగిసే లోపు విద్యార్థులు రాసే పరీక్షల ద్వారా వారి యొక్క ప్రజెంటేషన్ స్కిల్స్ అదేవిధంగా హ్యాండ్ రైటింగ్ అన్నింటిలో మార్పులు వచ్చి పరీక్షల పట్ల భయం పోయి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బాగా రాస్తారని ప్రోత్సహించడం జరిగింది.

# బసంత్ నగర్ రైల్వే బ్రిడ్జిపై ఉన్నమైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..





రామగుండం జూన్ 18 (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ స్థానిక బసంత్‌నగర్ రైల్వే బ్రిడ్జిపై ఉన్న మైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో..ఉన్న ఈ ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ప్రజల ఆధ్యాత్మిక నమ్మకాలకు అనుగుణంగా ఆలయం మరింత విస్తృతంగా,సమగ్రంగా నిర్మించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ కూడా పాల్గొని,భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు,వేగం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో.. పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



మహబూబాబాద్, జూన్.18,టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్(నిజం న్యూస్) శ్రీయుత జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ గారి ఆదేశాల మేరకు నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి/జిల్లా హార్టికల్చర్ %డ% సెరికల్చర్ అధికారి జినుగు మరియన్న బుధవారం మండలంలోని వావిలాల, ఆలేరు, బంజార, శ్రీరామగిరి, మునగలవీడు, జామతండా, నల్లగుట్ట తండా, మొదలైన గ్రామ పంచాయతీలను సందర్శించి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వివిధ దశలలో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని అలాగే పునాదులు, ఇతర నిర్మాణ పనులు పూర్తి స్థాయి లో పూర్తి చేయాలని తెలిపినారు. ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణ మార్కింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భన లో. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.బాలరాజు, , మండల పంచాయతీ అధికారి బి. పద్మ, హౌసింగ్ ఇంజనీరు అనిల్, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్న ప్రభుత్వాలు



కొత్తగూడం మండల రిపోర్టర్ జూన్ 18(నిజం న్యూస్) కొత్తగూడ మండల పరిధిలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కొత్తగూడా మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ ఎంపీడీవో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగంలో గుర్తించిన ఐదవ షెడ్యూల్ 1/59.1/70. పిసా 1996 చట్టం అమలులో ఉన్నప్పటికీ కూడా ఏజెన్సీ చట్టాలను తప్పు తోవ పట్టిస్తూ అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ఆదివాసులకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ గృహ నిర్మాణం సంక్షేమ పథకం విషయంలో ఏజెన్సీ ప్రాంతంలో పిసా 1996 చట్టం అమల్లో ఉన్నప్పటికీ కూడా ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ ఏజెన్సీలో నివసిస్తున్నటువంటి గిరిజననేతరులకు ఇందిరమ్మ ఇల్లులు రాజీవ్ యువ వికాసం లాంటి సంక్షేమ పథకాలు ఇవ్వడం సరికాదన్నారు వలస వాదులైనటువంటి గిరిజనేతరులకు మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది గిరిజనేతరులకు గృహ నిర్మాణ విషయంలో రద్దు చేయని యెడల చట్టపరమైన చర్యలను తీసుకోవడం తప్ప వని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఇక నాగేశ్వరరావు పెండేకట్ల లక్ష్మీ నర్సు . గట్టి వీరస్వామి గట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# అతిసారంపై తల్లులకు అవగాహన కార్యక్రమం



మహబూబాబాద్, జూన్.18, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్(నిజం న్యూస్) బుధవారం స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అతిసార వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, పిల్లలకు సరియైన శుభ్రత ను పాటించడం వంటివి, మలవిసర్జన తదుపరి ఆహారం తీసుకోవడానికి ముందు ఇంటిలోని పెంపుడు జంతువులను ముట్టినప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవడం ముఖ్యమని తెలిపారు అతిసార లక్షణాలు కనబడిన పక్షంలో తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ తో పాటు జింక్ మాత్రలను వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు ఈ అవగాహన కార్యక్రమంల లో క్షేత్ర స్థాయి హెల్త్ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు సూచనలు అందజేస్తారని జిల్లా ప్రజలు సహకరించి ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, యం పి యాచ్ ఈ ఓ శ్రీనివాస్, సీసీ అనిల్ కుమార్, రాజేందర్, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పరిశీలన.

## -జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.



బయ్యారం:జూన్.18.(నిజం చెపుతాం)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం మండలంలోని బయ్యారం ,కొత్తపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహించాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో విజయలక్ష్మి,పంచాయతీ సెక్రటరీలు,వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి 6వ గని ఏజెంట్ మాటూరి రవీందర్ ను ఘనంగా సన్మానించిన ఎస్సీ ఎస్టీ సంఘం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి కేటీకే 6వ గనికి ఇటీవల బదిలీపై వచ్చిన మాటూరి రవీందర్ ను ఎస్సీ ఎస్టీ సంఘం ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కేటీకే 6వ గని ఎస్సీ ఎస్టీ సంఘం ఫిట్ సెక్రటరీ కుమ్మరి శ్రీనివాస్, కార్మికులు దుర్గం రాయలింగు, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జుమ్మడి రాజు, బంధం రాజేంద్ర కుమార్, అంతడుపుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# అభయ మిత్ర ప్రోగ్రాం కింద ఫోక్సో చట్టాలపై అవగాహన సీఐ శ్రీనివాస్

ఏటూరునాగారం జూన్18, (నిజం చెపుతాం):ఈరోజు ములుగు జిల్లా ఎస్పీ శ్రీ శబరీష్ పి ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఎటూరు నాగారం సిఐ శ్రీనివాస్ మరియు ఎస్ఐ రాజకుమార్ ఏటూరు నాగారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు అభయ మిత్ర కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం కింద కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాల గురించి, సైబర్ క్రైమ్ గురించి, విద్యార్థులు గాంజా బోనఫిక్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో చదువుతూ తమ యొక్క ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు. ఇట్టి



కార్యక్రమంలో ఎంఈఓ ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవకు సై - కార్పొరేట్ వ్యవస్థకు నై....

**- కిసాన్ పరివార్ లిమిటెడ్, సీఈఓ గా డాక్టర్ వివేక్ రాజీనామా .**

**- డాక్టర్ వివేక్ మీడియా ముఖంగా వెల్లడి.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 18, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ వివేక్ ఉద్వేగభరితమైన మాటలు మాట్లాడారు.ప్రజాసేవలో భాగంగా డాక్టర్ వివేక్ చూసే సంస్థ కిసాన్ పరివార్ లిమిటెడ్, సీఈఓ గా రాజీనామా చేస్తున్నట్టు సంచలనంగా వెల్లడించారుఇకపై డి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ను సంస్థాగతంగా దేశవ్యాప్తంగా బలోపేతం చేయడానికి, భవిష్యత్తులో సమరసిల పోరాటాలు నిర్వహించడానికి సంసిద్ధం అయ్యానని, విద్యారంగా,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.జూన్ 12 న నా పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసులు 3 గురి కేసు నమోదు చేయడం జరిగింది.నేను తప్పు చేస్తే కేసు పెట్టాల్సిందే - కానీ చట్టం అందరికి సమానమే, కాబట్టి తప్పు చేసే ప్రతిఒక్కరిపై పెట్టాలని, కక్ష్యపూరితంగా వ్యవహరించడం కరెక్ట్ కాదు అనిఅన్నారు.మహబూబాబాద్ జిల్లా ప్రజలందరికీ వరద



సమయంలో 22 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆపదలో వున్న ప్రజలను ఆదుకున్నందుకు కేసు పెట్టినారా? విద్యార్థులకు,విద్యాసంస్థల్లో ఫ్యాన్ లేక ఇబ్బందులు పడుతుంటే జిల్లా వ్యాప్తంగా వారికి సహాయం చేసినందుకు కేసు పెట్టినారా?.నా బర్త్డే సందర్భంగా డోర్నకల్ మండలం హున్య తండాలో నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చినందుకు కేసు పెట్టినారా?ఇలా చెప్పుకుంటూ పోతే 25 సంవత్సరాల నుండి చేసిన సేవలు ఎన్నెన్నో ఉన్నాయి.

# ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలి





**- కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 18 (నిజం చెపుతాం)బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఒ లు, పంచాయతీ సెక్రటరీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్యం, ఉపాధి హామీ పై సమీక్ష నిర్వహించారు.వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలు తప్ప అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ మంజూరు పత్రాలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 6700 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 594 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గ్రౌండింగ్ లో చాలా వెనకబడిపోయామని తెలిపారు. రేపు ఆయా మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతుల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలని, సమావేశంలో ఇల్లు గ్రౌండింగ్ చేసేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 400 - 600 చదరపు ఫీట్లలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, వెంటనే ముగ్గులు పోసి జియో ట్యాగింగ్ ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులను మండలములోని మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించాలని సూచించారు. ఇల్లు పూర్తి చేసేందుకు దశల వారీగా రూ. 5 లక్షలు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని కేవలం ఇసుక రవాణ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రేపటి నుండి రోజువారీగా గ్రౌండింగ్ రిపోర్ట్ పంపించాలని ఆదేశించారుపారిశుధ్యం గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక ఇంటింటికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువనీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిలువనీరు కుంటలు ఉంటే ఆయిల్ బాల్, గాంబియా చేపలు వదలాలని సూచించారు. హెూటల్లో పనిచేసే వంటమనుషులకు జ్వరం పరీక్షలు చేయించాలన్నారు. హరిత వనోత్సవం గ్రామాల్లో మొక్కలు ఎక్కడెక్కడ నాటనున్నారో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.వచ్చే 15 రోజుల్లో గుంతలు పూర్తి చేసి మొక్కలు నేయడం ప్రారంభించాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు.గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్, చేయించాలన్నారు. నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలని, మొక్కలు నాటక ముందు నాటిన తర్వాత ఫోటోలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన.ఈ రెండు స్కీమ్ లు చాలా తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, గ్రామంలోని అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది, ప్రజలందరికీ బీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ లు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లోకి వస్తారని, గ్రామంలో ముందురోజు టామ్ టామ్ చేయించి బీమా చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జూన్ లో రెన్యువల్ చేయించాలన్నారు.అంగన్వాడి భవనం మంజూరు అయిన గ్రామాల్లో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా 12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డి.పి. ఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎల్డియం శివకుమార్, అసిస్టెంట్ ఎల్ డి.యం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 18 (నిజం చెపుతాం) పెబ్బేర్ పట్టణం 10 వ వార్డు కు చెందిన గోనెల రఘు తండ్రి గోనెల రాములు కి బైపాస్ సర్జరీ చేయించారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మనో ధైర్యం కల్పించారు.మాజీ మంత్రి వెంట టౌన్ పార్టీ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మాజీ వైస్ చైర్మన్ కర్రీ స్వామి , మాజీ జెడ్పీటీసీ వెంకటేష్, కౌన్సిలర్స్ చిన్న ఎల్లా రెడ్డి, గుడిసె వేణు , సహదేవుడు, సాయి రెడ్డి, సాప్పరి బీచుపల్లి, గోవిందు, వేణు, మన్యం, నరేష్, శాంతన్న, శంకర్ నాయుడు గోవర్ధన్ రెడ్డి



ఎల్లయ్య,అఖిల్, గణేష్, వెంకటేష్,బీ అర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన న్యాయస్థాన భవనం ప్రారంభోత్సవం





**- వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 18 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం జిల్లా న్యాయస్థానం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కార్ పార్కింగ్ షెడ్లు, రెండవ అదనపు కోర్టు హాల్, వైద్య చికిత్సా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ఇతర ప్రధాన న్యాయమూర్తులతో కలిసి జిల్లా సెషన్స్ జడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరమని, కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా జిల్లా న్యాయస్థానానికి నూతన శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతకు తీసుకొని న్యాయస్థానంలో అవసరమున్న ఒక్కొక్క సమస్యలను పరిష్కరిస్తున్నందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్ వారి బృందానికి అభినందనలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోడానికి ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో అవసరం అవుతాయని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చున్నారు. హెచ్.బి 1, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్య పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. న్యాయస్థానం ఆవరణలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం ఎంతో అవసరమని అదేవిధంగా న్యాయస్థానం ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ఏ అవసరాలు ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో కార్ పార్కింగ్ షెడ్లు నిర్మించుకునేందుకు అడిగిన వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేయడం, వైద్య చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసి మంచి సీనియర్ వైద్యులు, సిబ్బందిని నియమించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్ పార్కింగ్ ప్రాంతంలో సి.సి. రోడ్డు వేసుకునేందుకు మరో 5 లక్షలు మంజూరు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ న్యాయమూర్తి రజనీ,ఇతర ప్రధాన న్యాయమూర్తులు కలార్చన, కవిత, శ్రీలత, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జాబు మేళా





**- ఈ నెల 26న జాబ్ మేళా**

**-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 18 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 26 వ తేదీన నిర్వహించనున్న అప్రెంటిస్ మరియు జాబ్ మేళా కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి నర్సింహులు, మరియు సిబ్బంది ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కి అందజేశారు.గత మూడు సంవత్సరాలుగా ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ అప్రెంటిస్ మరియు జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గారికి వివరించారు. ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులకు ఈ అప్రెంటిస్ మరియు జాబ్ మేలా లో పాల్గొనేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది కొండయ్య, హెచ్ శ్రీనివాస్, ఇస్మాయిల్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

తలమడుగు జూన్ 18( నిజం చెపుతాం ప్రతినిధి ): షాప్ పంట సాగులో మోతాదుకు మించి రసాయనాలు ఎరువులు వాడవద్దని వ్యవసాయ శాఖ ఏడి రామకృష్ణ రైతులకు సూచించారు తలమడుగు మండల పలు ఫెర్టిలైజర్ దుకాణాలు పత్తి విత్తనాల నాణ్యతను పరిశీలించడంతో పాటు విత్తన డీలర్ల లైసెన్స్‌ల తనిఖీ చేశారు సహకార సంఘంను తనిఖీ చేసి పలు రిజిస్టర్ పరిశీలించారు అలాగేస్టాక్ నిర్వహణ రికార్డులను, ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, సోర్స్ సర్టిఫికేట్లను పరిశీలించారు వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ పత్తి విత్తనలు ఎరువులు అమ్మారాదని ప్రభుత్వం నిర్ణయించిన ధర కె విక్రాయించాలి అలా కాకుండా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు లైసెన్స్ రద్దు చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు ప్రతీ రైతు ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని సూచించారు వీరి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రమోద్ రెడ్డి సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ జిల్లా టీజీవో నాయకులు...

గండిపేట్, జూన్ 18 (నిజం చెపుతాం): హైదరాబాద్ జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ హరిచందన దాసరి ఐఏఎస్ కు హైదరాబాద్ జిల్లా టీజీవో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఖాదర్, అసోసియేట్ అధ్యక్షులు ఆశన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. సురేందర్, ట్రెజరర్ ఎంవి రమణ శ్రీరాములు, డివో రోహిణి, నర్సింలు చారి, ఆర్గనైజ్ సెక్రటరీ గౌస్ హుస్సేన్ అలీ. ఏ రాజశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో ముందు వరుసలో నిలబడేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు కలెక్టర్ కి జిల్లాలో పనిచేస్తున్న అధికారులు అందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని తెలియజేశారు.

# అలయన్స్ క్లబ్ శరవణ సేవా కార్యక్రమం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జూన్ 18: -అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ సభ్యులు ఆర్ రవి శంకర్ పట్నాయక్, సుమల 39వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విముక్తి కుష్టురోగుల కాలనీలో ఉన్న పీడితులకు ప్రత్యేక భోజనాన్ని అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ తరఫున బుధవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ ఈ దంపతుల స్ఫూర్తిదాయకమైన సామాజిక బాధ్యతను ప్రశంసించారు.క్లబ్ వ్యవస్థాపకుడు దిలీప్ కుమార్ సధనాని, సభ్యుల సేవాభావాన్ని కొనియాడుతూ, మనం చేయు సేవలు నిజమైన ఆనందాన్ని ప్రసాదిస్తాయని వివరించారు.క్లబ్ కోశాధికారు దామిశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సేవే మానవ ధర్మం %-% అలయన్స్ క్లబ్ ఆశయంతో ముందుకు సాగుదాం.

# ఈవీఎంలకు భద్రతకు పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

కాకినాడ, జూన్ 18 (నిజం ప్రతినిధి):ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల



ప్రతినిధులతో కలిసి గోదామును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి సుబ్బారావుబీ కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి



ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ),పీ.కిషోర్ (కాంగ్రెస్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా), ఎ.సత్యనారాయణ (జనసేన), ఎంవీవీ.రమణ (సీపీఎం) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 18 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు.అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు.జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం. ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఆదాయానికి కూటమి నాయకుడి గండి

## - అనధికారిక లేఔట్లలో హౌసింగ్ లోన్ మాయాజాలం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 18:-కాకినాడ రూరల్ పరిధి తూరంగి గ్రామంలో అనధికార లేఅవుట్లలో బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ ద్వారా పంచాయతీకి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి కొంతమంది కూటమి నాయకుల రూపంలో గండి పడుతోంది. కొందరు కూటమి నేతలు హౌసింగ్ రుణాలు పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది . గ్రామంలో హౌసింగ్ లోన్ లేకుండా అనధికారిక లేఅవుట్లలో బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, గ్రామపంచాయతీ కార్యదర్శి నాకెందుకులే అంటూ పట్టించుకోకపోవడం గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నాన్ లే అవుట్ లలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్లాన్ ఇచ్చారని, గతంలో పనిచేసిన కార్యదర్శి షోకాజ్ నోటీసు జారీ చేసారు. అదే లేఅవుట్ లో నేడు హౌసింగ్ లోన్ పేరుతో బిల్డింగ్ నిర్మాణాలు చేస్తుంటే పంచాయతీ కార్యదర్శి ఎందుకు పట్టించుకోవడం లేదో అధికారులు చెప్పాలి. నా వరకు చాలు గ్రామం ఏమైపోయినా పర్వాలేదని ధోరణిలో కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరుపట్ల జిల్లా పంచాయతీ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్యదర్శికి షోకాజ్ నోటీస్ ఇచ్చినా పని తీరు మారకపోవడంతో కూటమి నాయకులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే తూరంగి పంచాయతీ ఆదాయానికి హౌసింగ్ పేరు చెప్పి గండి కొడుతున్న ఈ కొత్త తరహా మోసానికి అడ్డుకట్టు వేయడంతోపాటు గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచేలా,



సంబంధించిన అధికారులను ఆదేశించాలని మాజీ ఎంపిటిసి పితాని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మార్పియస్ సంఘాల, నూతన కమిటీ ఎంపిక

## - జూలై 7న వేడుకలు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 18: -కాకినాడ జగన్నాథపురం ఘాటీ సెంటర్లోని ముగ్గుపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌బి బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాలులో బుధవారం డోకుబుర్ర భద్ర%శీ% ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరిపాక వాసుదేవరావు మాదిగ మాట్లాడుతూఅభినవ అంబేద్కర్, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాకినాడ సిటీ పరిధిలోని ఉన్న మాదిగ పేటలలో నూతన కమిటీల నిర్మాణం జులై నెల 7న జరగబోవు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ , మాదిగ మహిళ సమైక్య నూతన కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులు నరుకుర్తి ఏసుదాసు మాదిగ , వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముకూరి అఖిల్ మాదిగ, ఉపాధ్యక్షులు పాలేటి మహేష్ బాబు మాదిగ, బొమ్మిడి వేణు మాదిగ, కార్యదర్శిలు ఏడిద రాజేష్ మాదిగ, గంప్పల సురేంద్ర మాదిగ, చిందడ లోవరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి అడ్డాల సూరిబాబు మాదిగ, కోశాధికారి దూలపల్లి నాని మాదిగ, ప్రచారకార్యదర్శి మంజేటి డేవిడ్ రావు మాదిగ, కార్యవర్గ సభ్యులు పైడిమల్ల చిన్నబాబు మహాజన సోషలిస్ట్ పార్టీ ముగ్గుపేట నూతన కమిటీ అధ్యక్షులు కొమ్ముకూరి నాగేశ్వరావు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ అరుగుల అప్పారావు మాదిగ, ఉపాధ్యక్షులు పైడిమల్ల రాంబాబు మాదిగ, తాతపూడి అప్పారావు మాదిగ, కార్యదర్శిలు గెడ్డం రవి మాదిగ, డోకూబుర్ర లోవరాజు మాదిగ, కట్టమూరి రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి పాలేటి కృపానందం మాదిగ, కోశాధికారి కోరిమిలి శేషు మాదిగ, ప్రచారకార్యదర్శి ఏడిద సత్యనారాయణ మాదిగలను నియమించారు. మాదిగ మహిళ సమైక్య ముగ్గుపేట నూతన కమిటీ అధ్యక్షురాలు మసీరిపల్లి సత్యవేణి మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గోమ్మితి ఇందిరా మాదిగ, ఉపాధ్యక్షురాలు దూలపల్లి దుర్గ మాదిగ, కొమ్ముకూరి దేవి మాదిగ, ప్రధాన కార్యదర్శి పెద్దాపూడి మనీషా మాదిగ, కార్యదర్శిలుగా మంజేటి దుర్గ మాదిగ, అమూటోజు వెంకటలక్ష్మి మాదిగ, ప్రచారకార్యదర్శిలుగా మసీరిపల్లి జాన్సీ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డోకుబుర్ర భద్రం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు వలూరి సత్తిబాబు



మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ టౌన్ మహిళా విభాగం ఇంచార్జ్ వరలక్ష్మి మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాలు వీరబాబు మాదిగ, నందిక వీరబాబు మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, నరుకుర్తి రాజు మాదిగ, తుమ్మలపల్లి సంతోష్ మాదిగ, మిరియాలు రాజు మాదిగ, బొడ్డపాటి ప్రసాద్ మాదిగ, పువ్వల దిలీప్ మాదిగ, కాకినాడ రూరల్ ఇంచార్జ్ తాత్తిపూడి దివాకర్ మాదిగ, దాక్షవరపు చందర్రావు మాదిగ పెద్దలు యువత, కార్యకర్తలు పాల్గొన్నారు

# వ్యాధి గ్రస్తుల వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చెయ్యాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ఎన్.సి.డి., క్షయ వ్యాధి, గర్భిణుల ఏ . ఎన్.సి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో మొదటి విడత 5 ప్రాథమిక కేంద్రాల పరిధిలో నిర్వహించిన మధుమేహం హెచ్.బి. 1 వైద్య పరీక్షలు ఎంతమందికి నిర్వహించారు? వ్యక్తి వివరాలు, నివేదికలు ఆన్లైన్ యాప్ లో నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చింది అని వివరాలు అడిగితెలుసుకున్నారు. జిల్లాలో మధుమేహం వ్యాధి లక్షణాలు గుర్తించిన 19,300 మంది అందరికీ హెచ్.బి 1 వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలు ఫోన్ నెంబర్ తో సహా ప్రత్యేక యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలోని 594 మంది క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం యాప్ లో నమోదు చేయాలన్నారు. చాలా మంది గర్భిణులు ఏ ఎన్ .సి. చెకప్ కు ఎప్పుడు వెళ్లాలి, వైద్య పరీక్షలకు ఎప్పుడు వెళ్లాలి అనే విషయాలు తెలియడం లేదని అదేవిధంగా చిన్న పిల్లలకు ఏ



టీకా ఎప్పుడు ఎక్కడ తీసుకోవాలో తల్లులకు తెలియడం లేదన్నారు. అందువల్ల గర్భిణీలు ఎప్పుడు ఎ . ఎన్.సి కి చెకప్ కు వెళ్లాలి, 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఏ టీకా ఎప్పుడూ వేయించాలి అనే వివరాలు పిల్లల తల్లులకు ప్రతినెల వారి మొబైల్ కు సంక్షిప్త సమాచారం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారిని ఆదేశించారు.వారి పూర్తి వివరాలు ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని



సూచించారు.పాఠశాలలు ప్రారంభం అయ్యాయని, ఆర్.బి.ఎస్.కె ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట చేసే వారికి ఇతర పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో అరిటాకు భోజన హొటల్ ప్రారంభోత్సవం

చౌటుప్పల్,జూన్18(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని విజయవాడ హైవే చౌటుప్పల్ పద్మావతి ఫంక్షన్ హాల్,బిఈడి కాలేజ్ ఆవరణంలో అరిటాకు భోజన హొటల్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి హొటల్ నిర్వాహకులు గోగినేని కృష్ణ తేజ ఆహ్వానం మేరకు చౌటుప్పల్ మండల వివిధ రాజకీయ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పెద్దిటి బుచ్చిరెడ్డి,గుమ్మడి అంజిరెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్, టిడిపి మండల్ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేశం గౌడ్,బిఆర్ఎస్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ మురళి,ఉడుగు రమేష్, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల పాపిరెడ్డి,నల్ల పర్వతాలు యాదవ్,గోవిందా చారి,తడక కోటేష్,కామిశెట్టి చంద్రశేఖర్,తూర్పునూరి నరసింహ గౌడ్,సుర్వి నరసింహ గౌడ్,బొడిగ బాలకృష్ణ,జటంగి రవి,టీడీపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివెరు రాజు,మున్సిపల్ తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్,ముత్యాల ప్రభాకర్ రెడ్డి,తాడూరు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

